# టైమ్స్ ఆఫ్ వార్త


తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 07 - జూలై - 2024 | సంపుటి : 16 | సంచిక : 353 | పేజీలు 08 | వెల : 6/-


## విభజన సమస్యలే ఎజెండా

● మూడు స్థాయిల్లో పరిష్కరించాలని నిర్ణయం.. ● ప్రజాభవన్‌లో రెండు గంటలపాటు సీఎంల సుదీర్ఘ భేటీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ, ఏపీ విభజన వివాదాల పరిష్కారానికి ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబుల కీలక భేటీ హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో సుహద్భావ వాతావరణంలో జరిగింది. సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ భేటీలో ఇరు రాష్ట్రప్రభుత్వాల వినతులు, విజ్ఞప్తులపై అధికారికంగా చర్చించారు. జూబ్లీహిల్స్ నుంచి ప్రజాభవన్‌కు చేరుకున్న చంద్రబాబుకు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రి వర్గ సహచరులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. ఆ తర్వాత ఇరువురు ముఖ్యమంత్రులు ఆప్యాయంగా పలకరించుకుని ఒకరికొకరు అభివాదం చేసుకున్నారు. కాళోజి రాసిన 'నాగొడవ' పుస్తకాన్ని చంద్రబాబుకు రేవంత్ బహుకరించారు. ఏపీ ప్రభుత్వం తరుపున వెంకటేశ్వర స్వామి చిత్రపటంతో ఉన్న జ్ఞాపికను సీఎం రేవత్, డిప్యూటీ సీఎం భట్టిలకు బాబు అందజేశారు. అనంతరం వారిరువురిని శాలువాతో సత్కరించారు.

### రెండు గంటల పాటు సాగిన సమావేశం

తెలుగు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి సాధించేందుకు ప్రజా భవన్ వేదికగా శనివారం జరిగిన సమావేశం రెండు గంటలకుపైగా సాగింది. షెడ్యూల్ 9,10లోని అంశాలపైన్నే ప్రధానంగా చర్చ జరిగింది. వీలైనంత త్వరగా పెండింగ్ సమస్యలను పరిష్కరించు కోవాలని ఇరువురు ముఖ్యమంత్రులు నిర్ణయించారు. పదేండ్లుగా కొలిక్కిరాని వివాదాలను చర్చల ద్వారా, పట్టు విడుపులతో పరిష్కరించుకోవాలని సమావేశంలో ఇరుపక్షాలు అంగీకరించినట్టు సమాచారం. నీటి పంపిణీపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాల్లో గల ఐదు

మిగతా 6లో..

## ఏడు బిల్లులకు గవర్నర్ ఆమోదం!

వర్సిటీలుగా ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు.. 4 టిమ్స్ ఆస్పత్రులకు నిమ్స్ హెూదా

మునిసిపాలిటీల్లో కోఆప్టెడ్ మెంబర్ల పెంపు..

ములుగు ఇక మునిసిపాలిటీ

మూడు పంచాయతీలుగా భద్రాచలం.. మైనారిటీ కమిషన్‌లో జైన్‌లకు చోటు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :


దాదాపు రెండేళ్ల పాటు గవర్నర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న పలు కీలక బిల్లులకు తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆమోదం తెలిపారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆయనకు అప్పటి గవర్నర్ తమిళిసైకి మధ్య తలెత్తిన వ్యక్తిగత స్పర్థ కారణంగా అసెంబ్లీ ఉభయ సభల్లో ఆమోదం పొందిన పది బిల్లులు రాజ్‌భవన్‌లో చిక్కుకుపోయాయి. ఆ బిల్లుల పరిష్కారం కోసం గవర్నర్‌ను కలిసే ప్రయత్నం చేయడానికి బదులు కేసీఆర్ న్యాయ మార్గాన్ని ఎంచుకొని హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో పిటిషన్లు వేశారు. న్యాయస్థానాల సూచనల మేరకు అప్పటి గవర్నర్ కార్యాలయం 2023 ఏప్రిల్‌లో మూడు బిల్లులకు ఆమోదం తెలిపింది. మిగతా ఏడు బిల్లులను పరిశీలన పేరుతో పెండింగ్‌లో పెట్టింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకొని, గవర్నర్‌ను ఒప్పించడంతో ఇప్పుడు ఏడు బిల్లులకు మోక్షం లభించింది. అయితే అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. బిల్లుల్లో ప్రధానమైనది.. గత గవర్నర్‌తో వివాదానికి కారణమైన ప్రైవేటు వర్సిటీల బిల్లు. గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో గురునానక్, శ్రీనిధి, మరికొన్ని ఇంజనీరింగ్ కాలేజీలకు వర్సిటీ గుర్తింపు లభించక వందలాది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరమైంది. వారిని అడ్డం పెట్టుకొని ప్రభుత్వం తనమీద ఒత్తిడి తెచ్చే ప్రయత్నం చేస్తోందని అప్పటి గవర్నర్ ఆగ్రహం వ్యక్తం చేశారు కూడా. ఇప్పుడు ప్రైవేటు విశ్వవిద్యాలయాల బిల్లుకు ఆమోదం లభించడంతో ఆ కళాశాలలన్నింటికీ విశ్వవిద్యాలయ హెూదా లభించినట్లయింది. మరో ముఖ్యమైన బిల్లు మున్సిపల్ చట్ట సవరణ బిల్లు. పాత చట్టం ప్రకారం మున్సిపాలిటీల్లో ఇద్దరు, కార్పొరేషన్లలో నలుగురు కో-ఆప్టెడ్ సభ్యులను నియమించుకోవచ్చు. కొత్త చట్టం ప్రకారం వీళ్లకు అదనంగా ప్రత్యేక పరిజ్ఞానం, విశేష అనుభవం కలిగిన వారిని మున్సిపాలిటీల్లో ఇద్దరు, కార్పొరేషన్లలో ఆరుగురి వరకు నియమించుకోవచ్చు. ములుగు పంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ మరో సవరణ చేశారు. హైదరాబాద్ కార్పొరేషన్ ఓటర్ల జాబితాను జనవరితో పాటు ఏప్రిల్, మే నెలల్లో కూడా సవరించి పబ్లిష్ చేసేందుకు అనుమతించారు. పంచాయతీరాజ్ చట్టానికి చేసిన సవరణలను కూడా ఆమోదించారు. అందులో భాగంగా భద్రాచలాన్ని మూడు మేజర్ గ్రామ పంచాయతీలుగా విభజించనున్నారు. మొదట మున్సిపాలిటీగా మార్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నించగా, షెడ్యూల్డ్ ఏరియా కావడంతో గవర్నర్ ఆమోదం తెలపలేదు.

మిగతా 6లో..

## హస్తం గూటికి ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గద్వాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి కాంగ్రెస్ గూటికి చేరారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శనివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆయన చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నారు. ఇదిలా వుండగా కృష్ణమోహన్‌రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ శుక్రవారం గాంధీభవన్‌లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కృష్ణమెహన్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరడాన్ని గద్వాల కాంగ్రెస్ ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య తీవ్రంగా వ్యతిరేకించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆమెను బుజ్జగించినట్టు తెలిసింది. కృష్ణమోహన్‌రెడ్డి గద్వాల ఎమ్మెల్యేగా ఉన్నా నియోజకవర్గ ఇన్‌చార్జిగా సరితనే ఉంటుందని సీఎం హామీ ఇచ్చినట్టు సమాచారం. దీంతోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులుగా సరితను నియమించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు అంటున్నాయి. సీఎం హామీమేరకు సరిత శాంతించినట్టు తెలిసింది. అనంతరం ఎమ్మెల్యే కృష్ణమెహన్‌రెడ్డి సీఎం సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాగా ఈ కార్యక్రమానికి సరిత హాజరు కాలేదు. ఇప్పటికే ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సంఖ్య ఏడుగురికి చేరింది. ఆరుగురు ఎమ్మెల్సీలు కూడా కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే.



## అడ్డగోలుగా ఇసుకరవాణా..

## మామూళ్ల మత్తులో అధికారులు..?



5లో..

## ప్రభుత్వ సలహాదారుగా కే.కేశవరావు

క్యాబినెట్ హెూదాతో నియామకం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బీఆర్ఎస్ నుంచి ఇటీవల కాంగ్రెసలో చేరిన కే కేశవరావును రాష్ట్ర ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. ఈ మేరకు సీఎస్ శాంతికుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ వ్యవహారాల సలహాదారుగా ఆయన వ్యవహరించనున్నారు. ప్రభుత్వం ఆయనకు క్యాబినెట్ హెూదా కల్పించింది.



### 102కే కుప్పకూలిన భారత్

### తొలి టీ20లో జింబాబ్వే గెలుపు

హరారే : ఐసీసీ 2024 టీ20 ప్రపంచకప్ చాంపియన్ ఒకవైపు. టీ20 ప్రపంచకప్‌కు అర్హత సాధించలేని జట్టు మరోవైపు. సహజంగానే మ్యాచ్ ఏకపక్షమే అనుకుంటారు. కానీ హరారేలో అంచనాలకు అందని ఫలితం వచ్చింది. భారత్, జింబాబ్వే తొలి టీ20లో ఆతిథ్య జింబాబ్వే అనూహ్య విజయం అందుకుంది. యువ సారథి శుభ్‌మన్ గిల్ జట్టుపై 13 పరుగుల తేడాతో విజయం సాధించారు. 116 పరుగుల

## ఛేదనలో కుర్రాళ్లు చతికిల

ఛేదనలో భారత్ 102 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (31, 29 బంతుల్లో 5 ఫోర్లు), వాషింగ్టన్ సుందర్ (27, 34 బంతుల్లో 1 ఫోర్, 1 సిక్స్) రాణించినా.. ఇతర బ్యాటర్లు నిరాశపరిచారు. అభిషేక్ శర్మ (0), రుతురాజ్ గైక్వాడ్ (7), రియాన్ పరాగ్ (2), రింకూ సింగ్ (0) వైఫల్యంతో భారత్ ఓటమి భంగపాటు ఎదుర్కొంది. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 115 పరుగులు చేసింది. క్లైవ్ మందాడె (29 నాటౌట్, 25 బంతుల్లో 4 ఫోర్లు), బ్రియాన్ బెనెట్ (22, 15 బంతుల్లో 5 ఫోర్లు), డయాన్ మేయర్స్ (23, 22 బంతుల్లో 2 ఫోర్లు) రాణించారు. భారత స్పిన్నర్ రవి బిష్ణోరు (4/13) నాలుగు వికెట్ల మాయజాలంతో మెరిశాడు. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. తొలి టీ20లో విజయంతో టీ20 సిరీస్‌లో జింబాబ్వే 1-0తో ఆధిక్యం సాధించింది. భారత్, జింబాబ్వే రెండో టీ20 హరారేలోనే సోమవారం జరుగనుంది.

**పసికూన స్ట్రోక్: భారత్** లక్ష్యం 120 బంతుల్లో 116 పరుగులు. ఐపీఎల్‌లో విశేష అనుభవం కలిగిన కుర్రాళ్లకు ఇది పెద్ద టార్గెట్ ఏమీ కాదు. కానీ పవర్‌ప్లేలోనే జింబాబ్వే ఊహించని షాక్ ఇచ్చింది. ప్రమాదకర ఓపెనర్ అభిషేక్ శర్మ (0) నాలుగు బంతులు ఆడినా ఒక్క పరుగూ చేయలేదు. రుతురాజ్ గైక్వాడ్ (7), రియాన్ పరాగ్ (2), రింకూ సింగ్ (0)లు క్రీజులో నిలువలేకపోయారు. 4.6 ఓవర్లలో 22/4తో భారత్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (31) ఓ ఎండ్‌లో నిలబడటంతో భారత్ రేసులోనే నిలిచింది. కానీ అతడికి లోయర్ ఆర్డర్ నుంచి సైతం సహకారం దక్కలేదు. ధ్రువ్ జురెల్ (6)

మిగతా 6లో..

TIMES OF VARTHA (07-07-24)FF_times of varha main (13-2).qxd 7/7/2024 5:36 AM Page 2



## మొక్కలు నాటిన బిజెపి నాయకులు, కార్యకర్తలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి బాన్సువాడ పట్టణ ప్రెసిడెంట్ తృప్తి ప్రసాద్ , సెక్రటరీ సామల శ్రీకాంత్ , అందే చిరంజీవి, అరుణ్ కుమార్, సిద్ధార్థ, రవి, తదితర బిజెపి నాయకులు ,కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.


## బాన్సువాడలో ఘనంగా బాబు జగ్జీవన్ రావు వర్ధంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో శనివారంసంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ బాబు జగజీవన్ రామ్ వర్ధంతివేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందున్న ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలు గురించి కొనియాడారు. ఆయన చూపిన బాటలో యువత ముందుకుసాగాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా రైతుబంధు అధ్యక్షుడు డాక్టర్ అంజిరెడ్డి ,మాజీ ఎంపీపీ మహమ్మద్ ఎజాజ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుల్లెట్ రాజు, కౌన్సిలర్లు హకీం, రఫీ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ నుమర్యాదపూర్వకంగా కలిసినమలిదశతెలంగాణఉద్యమకారుల పోరం బాన్సువాడ ప్రతినిధులు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ ని వారి నివాసంలో బాన్సువాడ మండల మాలి దశ ఉద్యమ కారుల ఫోరమ్ అద్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఉద్యమ కారులకు సంబంధించిన వారి వారి ఎఫ్ఐఆర్ కాపీలను అందించి మా ఉద్యమ కారుల సమస్యలను పరిష్కరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్ గుప్తా , నియోజకవర్గ కార్యదర్శి ఎర్రవట్టి సాయిబాబా,.బాన్సువాడ మండల కార్యదర్శి గంజివర్ చందు .మండల ఉపాధ్యక్షుడు కొర్రి భీమా నాయక్ .గైని గంగారాం.కోశాధికారి ఎంఎ ఖాదర్. దండు విజయ్. రాజు.కౌలుర్ సాయిలు, తదితరులు, పాల్గొన్నారు.

## నసురుల్లాబాద్ భాజపా ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఆకాండ భారతావాణి కోసం ప్రాణాలర్పించిన భారత మాత ముద్దు బిడ్డ జనసంఘ్ వ్యవస్థాపకులు డా,, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు భారతీయ జనతా పార్టీ నసురుళ్లబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సున్నం సాయిలు మాట్లాడుతూ ఆకాండ భారతావాణి కోసం ప్రాణాలర్పించిన మహనీయులు డా,, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అన్నారు...ఈ సందర్భంగా మండల లోని ప్రతీ భుత్ కు 10 మొక్కలు నాటాలని అన్నారు..ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా నాయకులు వడ్ల సతీష్..ప్రధాన కార్యదర్శి మేకల రామన్నా యాదవ్.. కిసాన్ మోర్చా అధ్యక్షులు జీ. యాదగిరి గౌడ్. ఎస్సీ మోర్చా అధ్యక్షులు టకుర్లా శేఖర్ , శక్తి కేంద్రం ఇంఛార్జి లు దుర్కి ,సాయిలు,పెర్క రాములు, భుత్ అధ్యక్షులు. టకుర్లా పవన,బత్తిని రాజు,కంది పెద్ద మల్లేష్, ,మనూరి సాయన్న,అరిగే నారాయణ, ఉల్లేంగా గోపి,తదితరులు, పాల్గొన్నారు.

# న్యాయాధికారుల నియామకం కోసం వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఖాళీగా ఉన్న న్యాయాధికారుల పదవులను భర్తీ చేయాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ తన సహచర బార్ ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి వసంత్, కార్యదర్శి సురేశ్, కోశాధికారి దీపక్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి పి. శ్రీసుధకు వినతిపత్రం అందజేశారు.అధికారిక పర్యటన నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అతిధి గృహంలో బస చేసిన ఆమెకు, తెలంగాణ రాష్ట్రం న్యాయమూర్తి రాష్ట్ర న్యాయ సేవా సంస్థ చైర్మన్ జస్టిస్ సుజోయ్ పౌల్ లను మర్యాద పూర్వకంగా కలిసి పుషగుచ్ఛం అందజేసి శాలువతో స్వాగతం పలికిన అనంతరం బార్ తరపున వినతిపత్రం సమర్పిస్తు పలు సమస్యల పరిష్కరించాలని కోరారు.మహిళలపై జరిగిన అత్యుచారాల కేసులను విచారించే న్యాయస్థానం,అదనపు సీనియర్ సివిల్ జడ్జి,ప్రత్యేక పోక్సో కోర్టు,5 వ అదనపు ఫస్ట్ క్లాస్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులలో న్యాయాధికారులను నియమించాలని జగన్ విన్నవించారు.కోర్టుల సంఖ్య పెరిగిన నేపథ్యంలో ప్రతినిత్యం వందలాది మంది కాక్షిదారులు, న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది మూలంగా వచ్చే వాహనాలు ప్రస్తుత జిల్లా కోర్టు ఆవరణ సరిపోక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొవడం జరుగుతున్న దని జగన్ తెలిపారు. జిల్లా కోర్టు అవసరాల రీత్యా ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని న్యాయ శాఖకు కేటాయించే విదంగా కృషి చేయాలని కోరారు. వినతిపత్రాన్ని పరిశీలించిన జస్టిస్ శ్రీసుధ సానుకూలంగా స్పందించారు. నిజామాబాద్ అదనపు జిల్లాజడ్జిగా,జిల్లా ప్రధాన న్యాయమూరిగా విధులు నిర్వహించానని జిల్లాకోర్టులో ఉన్న సాదకభా దలు తెలుసని జస్టిస్ శ్రీసుధ తెలియజేస్తూ ప్రతి సమస్యను పరిష్కరించే విదంగా ప్రయత్నిస్తానని ఆమె బార్ ప్రతినిధి వర్గానికి హామీనిచ్చారు.ప్రతినిధి బృందంలో న్యాయ వాదులు గోవర్ధన్,పడిగెల వెంకటేశ్వర్,మానిక్ రాజ్,కవిత రెడ్డి,అరేటి నారాయణ తోపాటు జిల్లా ప్రధాన న్యాయ్మూర్తి సునీతా కుంచాల,రాష్ట్ర న్యాయ సేవా సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ,జిల్లా న్యాయమూర్తులు న్యాయవాదులు ఉన్నారు.

## సంఘంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్.. ప్రజల నుండి విశేష స్పందన..

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**




బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని సంగం గ్రామంలో గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్ నిజామాబాద్ వారి సహకారం తో శనివారం ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోమెడికవర్ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ దత్తు రాజు,గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ కౌశిక్ పొద్దుటూరి డాక్టర్ మోహన్ దాదాపు 370 మంది రోగులకు ప్రాథమిక వైద్య పరీక్షలు చేశారు. అందులో 35 మందికి పైగా షుగర్ వ్యాధి ఉంది.47 మందికి హై బి.పి ఉందని వైద్యులు తెలిపారు .అందరికి ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ దత్తు రాజు మాట్లాడుతూ వర్షాకాలం లో వచ్చే వ్యాధుల బారిన పడకుండా ప్రజలు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకొని జాగ్రత్తగా ఉండాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ వ్యవస్థాపకులు నరేష్ రాథోడ్ మాట్లాడుతూ వర్షాకాలం మొదలవుతున్న సందర్భంగా విష జ్వరాలు,అంటువ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించడానికి మరియు బీపీ, షుగర్ లాంటి ప్రాథమిక పరీక్షలు నిర్వహించి పేద ప్రజలకు వైద్య సహాయం అందించడానికి ఉచిత హెల్త్ క్యాంప్ తెలిపార.ఈ కార్యక్రమంలో నసురేల్లబాద్ ఎంపీపీ పాల్యా విట్టల్ ,సంగం గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ అధ్యక్షులు సురేష్ కుమార్,సునీల్రాథోడ్ ,అశోక్,భాస్కర్,సిరి చంద్, పాల్గొన్నారు..

## ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

**టైమ్స్ అఫ్ వార్త -సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర సమరయోధులు, దేశ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి 38 వ వర్ధంతి వేడుకలను శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ క్లబ్, జాంబవంత యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ అని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం నేటితరం యువకులు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాడికొండ సీతయ్య, బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములు గౌడ్, తడకమళ్ల రవికుమార్,బొంకూరి మల్లేష్,అంబేద్కర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కొండగడుపుల వెంకటేష్,జాంబవంత యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు బొంకూరి మధు, బొజ్జ సాయికిరణ్, మల్లెపాక రాములు , కొండగడుపుల శ్రీకాంత్,చింతకుంట్ల సురేష్, పత్తపురం సాయిరాం,బొంకురి సాయి,కడియం గోపి,ఏపూరి మహేష్, గడ్డం నితిన్, పాల్గొన్నారు..

## అంగన్వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య పై శిక్షణ మహోత్సవం



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:**

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ బాన్సువాడ పరిధిలోని అంగన్వాడీ టీచర్స్ కి పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్వాడీ టీచర్స్ ను ఆరు బ్యాచులుగా చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది .నూతన విద్యా విధానంలో భాగంగా బిడ్డకు నాణ్యమైన విద్యను అందించాలని , అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని, బిడ్డకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను , అభివృదిని, శ్రేయస్సును అందించే దిశగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నేటితో ఈ శిక్షణ కార్యక్రమం ముగించడం జరిగింది. సూపర్వైజర్ సౌభాగ్య , రాజేశ్వరి లు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ కళావతి పాల్గొనడం జరిగింది. సూపర్వైజర్ సౌభాగ్య , రాజేశ్వరిలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్లు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త- సూర్యాపేట జిల్లా ప్రతినిధి**



తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శనివారం 102 వ అంతర్జాతీయ సహకార దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార జెండాను డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, జెండా ఎగరవేసి విలేకరులతో సమావేశమై మాట్లాడారు. సహకార సంఘాన్ని బలోపేతం కోసం పాలకవర్గం కృషి చేయాలని, రైతులకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉన్నట్లు, ప్రభుత్వం త్వరలో రైతులందరికీ రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు.

## పదవీకాలం పూర్తి చేసుకున్న ఎంపీపీకి సన్మానం..



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

గత ఐదేండ్లుగా ఎడపల్లి మండలానికి ఎంపీపీగా సేవలందించి పదవీకాలం పూర్తిచేసుకున్న ఎడపల్లి మండల తాజీమాజీ ఎంపిపి కొండెంగల శ్రీనివాస్ ను తన స్వగ్రామమైన అంబం (వై) గ్రామస్తులు శనివారం ఘనంగా సన్మానించారు.గత ఐదేళ్లుగా గ్రామానికి,మండల ప్రజలకు సేవలందించి నందుకు గాను గ్రామస్తులు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.గడిచిన ఐదేళ్లలో మండల అభివృద్దికి,గ్రామఅభివృద్దికి ఎనలేని సేవలు చేశారని గ్రామస్తులు కొనియాడారు.లక్షలాది రూపాయలతో గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేయడమే గాక మండ లాభివృద్దికి కోట్లరూపాయలు ప్రభుత్వం నుండి మంజూరయ్యేలా కృషి చేశారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామయువకులు ఈదుల రాములు,కంకెల్లి ప్రవీణ్,సున్నపు ఒడ్డెన్న,కొండెంగల సుదర్శన్,సున్నపు సుదర్శన్,కొండెంగల గంగాధర్,నరేష్,రాములు, పాల్గొన్నారు.

## కేయూ ఈసీ మెంబర్ గా చిర్ర రాజు

### నియామకంపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

### జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బూర అశోక్ గౌడ్

**టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:** ప్రముఖ విద్యావేత్త, గౌడ అఫిషియల్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, సామాజిక వేత్త డాక్టర్ చిర్ర రాజు గౌడ్ ను కాకతీయ విశ్వవిద్యాలయం ఈసీ మెంబర్ గా నియమించడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా



ఉన్న గౌడకులస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు బూర అశోక్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. భవిష్యత్ లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గౌడ్ లు కాంగ్రెస్ పార్టీకి విశ్వాసంగా ఉంటామని పెర్కొన్నారు. ఈ సందర్భంగా చిర్ర రాజు నియామకానికి సహకరించిన వర్ధన్నపేట శాసన సభ్యులు కె.ఆర్ నాగరాజు, వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ రెవంత్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

# నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే తిరుగుబాటు తప్పదు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రభుత్వానికి నిరుద్యోగుల తిరుగుబాటు తప్పదని తగిన గుణపాఠం చెబుతామని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో నిరుద్యోగులతో కలిసి జిల్లా కేంద్రంలో సెంట్రల్ లైబ్రరీ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉద్యోగ నోటిఫికేషన్ లలో తక్కువ పోస్టులను మాత్రమే భర్తీ చేస్తున్నారని, టీచర్ల ప్రమోషన్లలో వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, 20 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ ప్రకటించాలని,ప్రిపరేషన్ కి కొన్ని రోజులు పొడగించి డీఎస్సీ పరీక్ష వాయిదా వేయాలని,గ్రూప్ 2, 3 పోస్టులను వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. గ్రూప్-1 మెయిన్స్ కు 1:100 పిలవాలని, ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయాలని, గురుకుల అభ్యర్థులకు న్యాయం చేయాలని అన్ని శాఖలలో ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, రవి, హరీష్, సంజు, శ్రీకాంత్, అలేఖ్య, సాయిప్రసాద్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-07-24)FF_times of varha main (13-2).qxd 7/7/2024 5:36 AM Page 3



# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించండి





## సుపరిపాలన అందించేందుకు తోడ్పాటు అందించండి

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ అధికారులు వారి సమస్యలు పరిష్కరించి, ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సహకరించాలని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి సూచించారు. జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతనపల్లి, మందమరి మున్సిపాలిటీలో శనివారం ఆయన విభాగాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ తో కలిసి సమక్ష సమావేశం నిర్వహించి, అనంతరం మందమర్రి మున్సిపాలిటీలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ఆయా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి చర్చించి, పనులు త్వరితగతిన చేపట్టి, పూర్తి చేయాల్సిందిగా సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈసందర్భంగా అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమయ్యే స్థలాలపై మండల తహాశీల్దార్ కే చంద్రశేఖర్ తో చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీర పథకం కింద అర్హులైన పేదలందరికీ ఇంటింటికి నల్ల కలక్షన్ ఇవ్వాలని సూచించారు సమావేశ అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో డంపింగ్ యార్డ్ స్మశాన వాటిక నిర్మాణం కొరకు స్థల సేకరణ గురించి మండల తాసిల్దార్ లో చర్చించారు. ఇంటింటికి మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం వివిధ ప్రతిపాదిత పనుల పరిశీలించారు. పట్టణంలోని దీపక్ నగర్ శ్రీ కృష్ణ ఫంక్షన్ హాల్ నుండి శ్రీపతి నగర్ వరకు కాలి నడకన పర్యటించి, సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని, త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎస్వి టెంపుల్ ఏరియా వైకుంఠం దామం(స్మశాన వాటిక)ను పరిశీలించారు. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ నుండి పాల చెట్టు వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ డివైడర్ పనులు త్వరగా ప్రారంభించి, పూర్తి చేయవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఇంచార్జ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బి రాజ్ కుమార్, మిషన్ భగీరథ ఇంట్ర ఏఈ మనోజ్, గ్రిడ్ మిషన్ భగీరథ ఏఈఈ వినయ్ కుమార్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంసుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, శానిటరీ ఇన్స్పెక్టర్ వి శ్యాంసుందర్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ బి రాజ్ కుమార్ మేనేజర్, మేనేజర్ ఏ రాజేందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి ప్రవీణ్, పర్యావరణ ఇంజనీర్ గోపికృష్ణ, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఇంచార్జ్ ఏరఘురాం, కార్యాలయ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్య పరిచేందుకే కళా ప్రదర్శనలు

### మందమర్రి సిఐ కె శశిధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై, వివిధ చట్టాలపై గ్రామీణ ప్రజలను చైతన్యం చేస్తూ, ఆటపాటలు, నాటికల ద్వారా వారికి అవగాహన కల్పించేందుకు పోలీస్ కళాబృందం వారిచే కళా ప్రదర్శనలు నిర్వహించడం జరుగుతుందని మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు సీఐ కే శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారిచే కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక దురాచారాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు, గంజాయి, గుడుంబా, జూదం వంటి సమాజాన్ని పట్టిపీడిస్తున్న వివిధ దురాచారాలపై, చట్టాలపై, అదేవిధంగా షీ టీం, డయల్ 100, అభయ యాప్, గురించి, ఇతర రుగ్మతల పట్ల ఆటపాటలు, నాటికలతో గ్రామీణ ప్రజలను అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మల్లేశం, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మాజీ భారత ఉప ప్రధాని, స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని దళితనాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ చౌరస్తా వద్ద గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ శంకర్, డల్ల సురేష్, బండారి పోశెట్టి, సాయిలు ,చంద్రన్న ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## కళాశాలకు నూతన భవన నిర్మాణం చేపట్టాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని మధు మాలాంచ జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ బోధన్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. బోధన్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల పాత భవనంలో అరకొర సౌకర్యాలతో ప్రభుత్య మధుమలంచ జూనియర్ కళాశాల నడుస్తుందని అదికూడా పూర్తిగా శిధిలావస్త స్థితిలో ఉందని, వర్షం వస్తే కూలిపోయే స్థితిలో ఉందని, విద్యార్థినులకు కనీసం మరుగుదొడ్ల సౌకర్యం లేదని, వెంటనే నూతన భవన నిర్మాణం చేపట్టి పేద, మధ్యతరగతి విద్యార్థిని, విద్యార్థులకు న్యాయం చేయాలని వినతిపత్రం ద్వారా కోరారు. లేని పక్షంలో దశల వారిగా ఉద్యమం చేపడతామన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రస్తుత సమయపాలన మార్పులు చేసి, పాత పద్ధతిలోనే చేపట్టాలని ఉపాధ్యాయులు కోరారు. శనివారం బోధన్ మండల కేంద్రంలోని బెల్లల్ రోడ్ లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉదయం 9 గంటలకు పాఠశాల తరగతులు ప్రారంభమయ్యేవని ప్రస్తుతం సమయం మార్పు చేసి 8 గంటలకు కుదించడం వలన విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురై అవకాశం ఉందన్నారు. ఉన్నతాధికారులు గమనించి సమయపాలనను గతంలో మాదిరిగానే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పూర్ణచందర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి, అక్మలుద్దీన్, అజాం అలీ, రాజేశ్వర్ గౌడ్, శకుంతల, రమ్యకృష్ణ, అమల, లావణ్య, సునీత, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## హైకోర్టు జడ్జి సుజోయ్ పాల్ హితవు

### న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

భవిష్యత్తును అంధకారంగా మారుస్తూ జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ హితవు పలికారు. ప్రత్యేకించి ఉజ్వల భవిత కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మళ్లకుండా, తమ లక్ష్యం దిశగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, హైకోర్టు జడ్జి శ్రీసుధ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ, జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడుతూ, తాము చదువుకునే రోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఉండేవి కావని, డ్రగ్స్ అనే పదమే వినిపించేది కాదన్నారు. కానీ నేడు అనేకమంది విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడి మానసిక కుంగుబాటుకు లోనవుతూ బలవన్మరణాలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగించే అంశంగా మారిందన్నారు. అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతికత, సమాచార విప్లవంతో విజ్ఞాన పరమైన అనేక అంశాలను తెలుసుకునే వెసులుబాటు ఏర్పడిందని, అదే సమయంలో యువత, విద్యార్థులు పెడద్రోవ పట్టేందుకు కూడా ఇవి కారణభూతంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని నిరంతర కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గమ్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లక్ష్యం వైపు పయనించే క్రమంలో ఎదురయ్యే అపజయాలు, ప్రతికూల పరిస్థితులను చూసి ఎంతమాత్రం వెనుకంజ వేయకూడదని, జీవితంలో గెలుపోటములు ఒకే నాణానికి రెండు పార్శ్వాలు వంటివని ఉద్బోధించారు. విద్యార్థి దశ నుండే క్రీడలు, వ్యాయామాలు వంటివి ఆచరిస్తే, గెలుపోటములను సమానంగా స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని అన్నారు. వివిధ రంగాలలో ఉన్నత స్థానాలకు చేరిన వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ, మన లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్తే తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని హితబోధ చేశారు. హైకోర్టు జడ్జి పి. శ్రీసుధ మాట్లాడుతూ. బాధ్యతల భారం తెలియని నేటి తరం పిల్లలు, చిన్నచిన్న కారణాలకే మానసిక సమతుల్యాన్ని కోల్పోతున్నారని, అలాంటి వారు ఎంతో సులభంగా డ్రగ్స్ వైపు మొగ్గుచూపుతూ వాటికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉంటూ, తమను తాము పరిరక్షించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ కు అలవాటుపడినట్లు గమనిస్తే, వెంటనే వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని, దీనిని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండేందుకు అనుసరించాల్సిన పద్ధతులు, డ్రగ్స్ వినియోగం, వాటిని కలిగి ఉండడం వల్ల ఎదుర్కోవాల్సి వచ్చే శిక్షలు తదితర అంశాల గురించి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక, మానసిక దౌర్బల్యతను కలిగించడమే కాకుండా, సమాజానికి కూడా ఎంతో హానికారకంగా మారాయని అన్నారు. కాగా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక కార్యక్రమాల గురించి జిల్లా జడ్జి సునీత కుంచాల వివరించారు. ఈ సదస్సులో న్యాయాధికారులు, వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేటలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కి ఘన నివాళి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాలను పురస్కరించుకొని శనివారం తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ కంజర్ల రవికుమార్, వరంగల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కంజర్ల



మహేష్, యాదవ సంఘం జిల్లా నాయకులు మామూళ్ల చేన్నయ్య, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మండల నాయకులు చంద్రమౌళి, వివిధ సంఘాల నాయకులు ఆరోగ్యం, జంగం కుమార్, బర్ల బలరాం, దోమల చింటూ, యాదవ సంఘం నాయకులు నవీన్, కొండేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదాయంతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు కూడా కల్పించాలి



## ఆర్టీసీ బస్టాండు బాగోగులపై దృష్టి సారించండి

### - ప్రయాణికులు గ్రామస్తుల సౌకర్యార్థం దాతలు స్థలాన్ని దానం చేశారు

### - ఎంపీపీ బానోత్ పార్వతి

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

ఆర్టీసీ బస్టాండ్ బాగోగులపై ఆర్టీసీ అధికారులు దృష్టి సారించాలని ఎంపీపీ బానోత్ పార్వతి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. శనివారం చంద్రుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఆర్టీసీ అధికారులపై ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. సమావేశాలు ఎప్పుడు జరిగిన కూడా ఆర్టీసీ అధికారులు పాల్గొనక పోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీ అధికారులకు ఆదాయంపై ఉన్న దృష్టి ప్రయాణికులపై లేకుండా పోయిందన్నారు. ప్రయాణికులు గ్రామస్తుల సౌకర్యార్థం కోట్ల రూపాయలు విలువ చేస్తే స్థలాన్ని ఆర్టీసీకి దాతలు దానం చేశారని. అయినా కూడా ఆర్టీసీ అధికారులు ప్రయాణికు లకు కనీస అవసరాలు కూడా నెరవేర్చకపోవడం ఏంటని ప్రశ్నించారు.. ఎన్నో ఏళ్లుగా టాయిలెట్లు, మరుగుదొడ్లు, లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని. అలాగే బస్టాండ్ లో కనీసం కూర్చోవడానికి కూడా బల్లలు లేకపోవడం, అలాగే విద్యుత్ లైట్లు ఫ్యాన్లు లేకపోవడంతో రాత్రి సమయాల్లో ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయని అయినా కూడా ఆర్టీసీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల క్రితం ఆర్టీసీ బస్టాండ్ లో టాయిలెట్లు, మరుగుదొడ్ల, మరమ్మత్తుల కోసం ఎంపీపీ నిధుల నుంచి రూ 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని. అయినా కూడా వాటిని సద్వినియోగం చేసుకోవడంలో ఆర్టీసీ అధికారులు పూర్తిగా విఫల మయ్యారన్నారు. కేవలం ఆదాయం మీదనే దృష్టి సారించి ప్రయాణికుల సౌకర్యాలు గాలికి వదిలేసారన్నారు. ఇప్పటికైనా ఆదాయంపై దృష్టి వదిలేసి ప్రయాణికుల సౌకర్యాలను తీర్చాలన్నారు. అలాగే ప్రతిరోజు కొత్తగూడెం నుంచి చంద్రుగొండ వయా జూలూరుపాడు మీదుగా ఒక బస్సును, అలాగే కొత్తగూడెం నుంచి చంద్రుగొండ తిరువూరు వరకు, కొత్తగూడెం నుంచి సుజాతనగర్, తుంగారం, వయా చంద్రుగొండ మీదుగా ప్రతిరోజు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేసి నడపాలని సూచించారు. అలాగే ప్రతిరోజు ఆర్టీసీ బస్టాండ్ లో బస్సులు ఆగేందుకు ఒక సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రతి బస్సు ఆర్టీసీ బస్టాండ్ లో ఆగే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి అశోక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె మోహన్ రావు, ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
07-07-2024


## బాబు జగ్జీవన్ రాం సేవలు చిరస్మరణీయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సుదీర్ఘ కాలం పార్లమెంటేరియన్ గా,దేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని ఆది జాంబవ సంఘం పట్టణ అధ్యక్షుడు వాసాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీదునూరి శంకర్ లు తెలిపారు.పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో శనివారం బాబు జగ్జీవన్ రాం 38వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రాం గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, జనం కోసమే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ప్రజలు, వెనుకబడి వర్గాల ప్రజల సంక్షేమం కోసం అలుపెరుగక కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఆవునూరి పోశం, గౌరవ అధ్యక్షులు కంబాల రాజనర్సు, ప్రచార కార్యదర్శి దాసరి రాజనర్సు, దాసరి ఎల్లారం, నాయిని శంకర్, రేగుంట రాజయ్య, ఉపాధ్యక్షుడు కలువల శ్రీనివాస్, నాయకులు ఆసం కొమురయ్య, వేల్పుల రవి, గసిగంటి శంకర్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిజిక్స్ టీచర్‌గా మారిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





స్థానిక నర్సాపూర్ మండలంలోని పెద్ద చింతకుంట గ్రామంలో ఉన్న జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల,అంగన్వాడి కేంద్రము, పల్లె ప్రకృతి వానలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు .అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే ఆహార పదార్థాలను పరిశీలించారు.పిల్లల హాజరు శాతం రికార్డులు పరిశీలించారు. పల్లె ప్రకృతి వనంలో మొక్కల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి మొక్కలు నాటుతున్నారు ఎలా సంరక్షిస్తున్నారు ఎన్ని మొక్కలు పెంచుతున్నారు మొక్కలు బ్రతకడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.జడ్పిహెచ్ఎస్ పెద్ద చింతకుంట లో పదవ తరగతి విద్యార్థులతో ఫిజిక్స్ టీచర్ గా మారి ఫిజిక్స్ పాఠాలు బోధించారు. దాదాపు 30 నిమిషాల పాటు ఫిజిక్స్ ను ఎలా నేర్చుకోవాలి? ఎలా ఒడిసి పట్టాలి అని మెలకువలు నేర్పిస్తూ ఫిజిక్స్ లో ఉన్న సిద్ధాంతాలను బోధించారు.విద్యార్థులకు పలు ప్రశ్నలు సంధి స్తూనే సమాధానాలు రాబట్టారు.విద్యార్థులను చెప్పలేని సమాధానాలను స్వయంగా విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెద్ద చింత కుంట గ్రామంలో ఉన్న పాఠశాలలో బదిలీల అనంతరం సరిపడా ఉపాధ్యాయులు ఉన్నారని విద్యార్థులు వచ్చే వార్షిక పరీక్షల్ల పది శాతం జీపీఏ అందరూ సాధించాలని అన్నారు. పాఠశాలలో చెట్ల యొక్క పచ్చదనం చాలా ఆహ్లాదకరంగా ఉ ందని పాఠశాల నిర్వాహకులను అభినందించారు. పాఠశాలలో 300 మొక్కలను పెంచడం గొప్ప విషయం అన్నారు. రానున్న కొద్ది రోజుల్లో "గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్" అనే వినూత్న కార్యక్రమం కోసం చర్యలు చేపట్టాలని" గ్రౌండ్ బేస్డ్ లెర్నింగ్" కోసం జిల్లాస్థాయిలో ఒక వర్క్ షాప్ నిర్వహించాలని జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి కి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న, వస్తున్న 108 జిల్లా అధికారులకు ఘనంగా సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ వైద్యవిభాగం

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా 108 ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బదిలీ పై వెళ్తున్న విజయేందర్,బదిలీ పై వస్తున్న శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ హాజరయ్యారు,ఈ సందర్భంగా జిల్లా 108 ఉద్యోగులు మాట్లాడుతూ గత 2 సంవత్సరాల నిజామాబాద్ జిల్లా 108 జిల్లా కోఆర్డినేటర్ గా సేవలు అందించి జిల్లా ప్రజలకు అత్యవసర సమయంలో 108 వాహనాలను అందుబాటులో ఉంచి ప్రజలకు సేవలు అందించారు.ఉద్యోగులకు ప్రభుత్వ యంత్రాంగానికి,సంస్థకు సమన్వయ పరుస్తూ విజయేందర్ జిల్లాకు ఎనలేని సేవలు చేశారు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీకాంత్, నిర్మల్ జిల్లా 108 కోఆర్డినేటర్ లింగచారి,108 ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుంకరి విజయ్,జిల్లా అధ్యక్షుడు సంతోష్ రెడ్డి,జిల్లా ఉద్యోగులు రమేష్,గణేష్,నరేందర్,భీమ్ రావు పాల్గొన్నారు.

## జిజిహెచ్‌ను సందర్శించిన కమిషనర్ ఆర్. వి. కర్ణన్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆర్. వి. కర్ణన్ కమిషనర్ వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమం శాఖ తెలంగాణ కమిషనర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని పలు వార్డులను సందర్శించి తగిన సూచనలను అందజేశారు. ఆసుపత్రికి కావలసిన అవసరాలని గురించి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్.ఆర్.వీ. కర్ణన్ దృష్టికి తీసుకెళ్లారు, దానికి ఆయన సానుకూలంగా స్పందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పాలక ప్రభుత్వాలు విఫలం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో గత ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్నికల్లో గెలిచి, అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలమైయ్యాయని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ లు ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లాలోని బెల్లంపల్లి తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు,ప్రతిజ్ఞలు, పలుకుతూ, చేతల్లో అమలు కానీ హామీలను మాటల్లో చెప్పి, అమాయక ప్రజలను మోసగించి, గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరిచి పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని,ఇందిరమ్మ ఇండ్ల జాడేలేదని,ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు ఎటువంటి పథకాలు అందకపోవడంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇప్పటి వరకు పుస్తకాలు,బట్టలు అందలేదని,నిరుద్యోగుల కొరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని,రైతు బంధు,దళిత బంధు,రుణమాఫీ ,పెన్షన్స్ పెంపు,తులం బంగారం వంటి ప్రజాసంక్షేమ పథకాల విషయాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను,గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, లేనియెడల ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,యువజన సంఘ నాయకులు ఆరెపల్లి సతీష్,సబ్బని రాజశేఖర్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్న ప్రభుత్వాలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పాలక ప్రభుత్వాలు పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్నాయని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతే ఆరోపించారు. శనివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పేద విద్యార్థులను చదువులకు దూరం చేయాలనే ఉద్దేశ్యంతోనే కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. బలహీనవర్గాల విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించడం లేదని, హాస్టల్లో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచడం లేదన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకొచ్చి, ప్రభుత్వ యూనివర్సిటీల్లో పేద విద్యార్థులు చదవకుండా దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## మొక్కలు నాటిన బిజెపి నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాలోని చెన్నూరు నియోజకవర్గం భీమారం చెందిన నేతలు మండలంలోని పలు గ్రామాలలో వేరువేరుగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిజెపి జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ ల ఆదేశాల మేరకు, బిజెపి పార్టీ వ్యవస్థాపకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి, జయంతి లను పురస్కరించుకొని జూన్ 23 నుండి జూలై 6 వరకు ఉత్సవాలు చేయాలని పిలుపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమారం మండలంలోని కాజిపల్లి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్, అంకుషాపూర్ గ్రామంలో మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్, మద్దికల్ గ్రామంలో కొత్తపల్లి ఎల్కేశ్వరం, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ సమావేశానికి హాజరుకానున్న కంపెల్లి సమ్మయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



బొగ్గు పరిశ్రమలో వృత్తిపరమైన రక్షణ,ఆరోగ్యం అనే అంశంపై నాగపూర్ లో నిర్వహించే సమావేశానికి ఏరియాలోని జివిటిసి లో విధులు నిర్వహిస్తున్న సీనియర్ మైనింగ్ సర్దార్, ఐఎన్టీయూసీ నేత కంపెల్లి సమ్మయ్య హాజరుకానున్నారు.ఈ మేరకు సింగరేణి యాజమాన్యం సమ్మయ్య కు శనివారం రిలీవింగ్ ఉత్తర్వులు అందజేసింది.సింగరేణి కార్పొరేట్ ఆదేశాల మేరకు జూలై 8న నాగపూర్ లో జరిగే ఈ సమావేశానికి సమ్మయ్య హాజరుకానున్నారు.ఈ బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగుల రక్షణ,ఆరోగ్యం పై సమావేశం నిర్వహించనున్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో శ్రీ సీతారాం మాంజనేయ (రామ్ మందిర్) ఆల యములో అర్ఎస్ఎస్ ఆధ్వ ర్యములో, గురు పూజోత్సవం, మాక్లూర్ యువత జరుకొన్నారు. ఈ కారక్రమానికి సమాచార ప్రముఖులు రాజేంద్రప్రసాద్,జిల్లాగోసేవ ప్రముఖులు పాండు రంగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సప్త ఏక్ (వారానికి ఒకసారి) హనుమాన్ చాలీసా పారాయణం,సూర్య నమస్కారం జరుపుకోందామని అన్నారు. కొన్నిరోజుల తరువాత ఆర్ ఏక్ దిన్ ప్రతిరోజూ ఇలాంటి కారక్రమాలు జరుకొందామని అన్నారు. వ్యాస మహర్షి జయంతిని గురు పౌర్ణమి గా ప్రతి హిందువు జరుపుకోవాలని అన్నారు.కార్యక్రమములో అన్నగౌడొల్ల హన్మగౌడ్ సూర్నీడ అనీల్ తిరుమల నరేష్ గౌడ్,రవి గౌడ్,రాచర్ల ప్రసాద్ కాచర్ల రాము. బాద్గుణ సాయిలు హీరామల్ల లక్మి నారాయణ,చరణ్,పవన్, కె. అనీల్, మెట్టు ప్రణయ్,లావణ్, భరత్,తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం..



కూచన్ పల్లి గ్రామాన్ని ఆకస్మిక తనిఖీ

మురికి కాలువలు పరిశుభ్రంగా ఉంచాలి, నీరు నిల్వ ఉండకుండా చూడాలి

పిచ్చి మొక్కలు తొలగించాలి, పాడుబడిన బావులను కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలి

అంగన్వాడీలలో విద్యార్థులకు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలి

ప్రతి శుక్రవారం డ్రైడే గా పాటించాలి

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



హవేలీ ఘనపూర్ మండలంలోని కూచన్ పల్లి గ్రామాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగాతనిఖీ చేశారు.గ్రామంలో వాడలను ,అంగన్వాడీ కేంద్రాలను, మురికి కాలువలు పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సిసి రోడ్లను మురికి కాలువను పరిశుభ్రంగా ఉంచాలని , నీరు నిల్వకుండా ఉండాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలని, అంగన్వాడీలో పిల్లలకు, బాలింతలకు పౌష్టికరమైన ఆహారాన్నిఅందించాలన్నారు. మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు.వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని కలసిన జగదీశ్వర్ గౌడ్ , దొడ్ల వెంకటేష్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , 124 డివిజన్కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ .మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పోశెట్టిగౌడ్ తదితరులు ఉన్నారు...

TIMES OF VARTHA (07-07-24)FF_times of varha main (13-2).qxd 7/7/2024 5:36 AM Page 5





## దేశ తొలి ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్బంగా ఘన నివాళులర్పించిన ఇంచార్జి బండి రమేష్

### దళిత బహుజనుల అభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్... బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

దళిత బహుజనుల అభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్ అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, అన్నారు. దేశ తొలి ఉప ప్రధాని జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం బాలానగర్లోని ఆయన విగ్రహానికి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పుష్ప రెడ్డి ,శ్రీకాంత్, ప్రసన్నకుమార్, అస్లాం, అరుణ్, భరత్, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు..

## ఐ.టి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలసి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలనీ ఎమ్మెల్యే వినతి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఐ.టి.శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని సచివాలయంలో రంగారెడ్డి జిల్లా బిఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేల బృందం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు కూకట్ పల్లి నియోజకర్గంలోని చెరువులు, కుంటల్లో పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని దోమల నివారించాలని, నియోజకర్గంలోని అన్ని డివిజన్ లలో ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ, కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్ళ పరిధిలో నెలకొన్న శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే కూకట్ పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. దానికి సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు రాజకీయాలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుందని అన్నారు. తప్పకుండా మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో బండారు లక్ష్మా రెడ్డి, సుధీర్ రెడ్డి, అరికెపూడి గాంధీ, మర్రి రాజశేఖర్, వివేకానంద, తదితరులు పాల్గున్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానించిన యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్

### పాఠశాలలో సేవలందించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు పేరుపేరునా కృతజ్ఞతలు.. రామకృష్ణ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎంపీపీస్, జెడ్ పి హెచ్ సి ప్రభుత్వ పాఠశాలలోని బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన వీడ్కోలు అభినందన సమావేశానికి ముఖ్యఅతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను శాలువతో సన్మానించి గౌరవించడం జరిగింది. ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో సేవలందించిన ప్రతి ఒక్క ఉపాధ్యాయులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేసారు. ఉన్నత స్థానాలకు బదిలీ అవ్వుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులకు గౌరవ స్వాగతం తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాజ్ గౌడ్, సిహేచ్ . భాస్కర్, పాండుగౌడ్, షౌకత్ అలీ మున్నా, సయ్యద్, మహేష్, ఫారూఖ్, ఖలీమ్, బషీర్, జనార్దన్, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఎచ్.ఎమ్ రాధపద్మజ, గోవింద్, కె.కె.మోహన్ రావు, లక్ష్మప్ప, సిద్దయ్య, పండు, విఠల్ గౌడ్, కిరణ్మయి, సంధ్యారాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు...

## రామచంద్రనాయక్ మంత్రి పదవి ఇవ్వాలి

### సేవాలాల్ కమిటీ అధ్యక్షుడు ఆంగోత్ జగన్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ విస్తరణ లో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఎస్టి కోటాలో మంత్రి పదవి ఇవ్వాలని సేవా లాల్ కమిటీ అధ్యక్షుడు ఆంగోత్ జగన్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఉ గంపల్లిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనకబడి ఉందని ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే రామచందర్ నాయక్ మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గ గిరిజనులమంతా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.డోర్నకల్ నియోజకవర్గ చరిత్రలోనే 50 వేల మెజార్టీతో గెలుపొందిన నాయకుడు రామచంద్రనాయక్ అని గుర్తు చేశారు. తమ విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు ఈ కార్యక్రమంలో లెనిన్, వెంకన్న, ఉప్పలయ్య, మల్లయ్య, ఉన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి రాష్ట్ర నాయకుడు ఎండల లక్ష్మీనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శ్రీనగర్ కాలనీలోని 45వ డివిజన్ లోని బూత్ నంబర్ 53లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకుడు నిజామాబాద్ అర్బన్ మాజి ఎమ్మెల్యే ఎండల లక్ష్మీనారాయణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఏక్ పేడ్ మాకే నామ్ అనే కార్యక్రమాన్ని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ 123వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని పోలింగ్ బూతుల పరిధిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని తీసుకుందని, అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో 5లక్షల మొక్కలు నాటడం జరుగుతుందని ఆయన తెలిపారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ గొప్ప జాతీయవాది అని ఈనాటి భారతీయ జనతా పార్టీకి మూలం అయిన జన సంఘ్ స్థాపించిందన్నారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని ఈయన దేశం కోసం, దేశ భవిష్యత్తు కోసం ఆ కాలంలో ప్రభుత్వం పై ఉద్యమం చేశారని 370 ఆర్టికల్ రద్దు చేసి జమ్మూ కాశ్మీర్ ను భారతదేశంలో అంతర్భాగంగానే ఉండే విధంగా సంస్కరణలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చారని, ఆయన స్ఫూర్తి ఆశయ సాధనలతోనే 370 ఆర్టికల్ రద్దయిందని ఆయన తెలిపారు. అలాంటి గొప్ప వ్యక్తినీ స్మరించుకోవడం అందరి అదృష్టమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, బిజెపి నాయకులు శ్రీనివాస్ శర్మ, ఎండల సుధాకర్, పటేల్ ప్రసాద్, నారాయణ యాదవ్, కోడూరు నాగరాజ్, ప్రతాప్, ఆకుల శ్రీనివాస్, రాహుల్, నరేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో డ్రైడే కార్యక్రమం పగడ్బందీగా నిర్వహించాలి




టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ప్రతి మంగళవారం శుక్రవారం, నిర్వహించే డ్రైడే కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా పాల్గొని డ్రైడే కార్యక్రమాన్ని పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో బి అశోక్ ఆదేశించారు. శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.వర్షాకాలం రావడంతో గ్రామాల్లో అపరిశుభ్రత వాతావరణం లేకుండా ఐకెపి,ఐసిడిఎస్,వైద్యశాఖ, పంచాయతీరాజ్ శాఖ, ఆశా కార్యకర్తలు, సంయుక్తంగా ప్రతి మంగళవారం,శుక్రవారం, డ్రైడే కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి మురుగునీరు లేకుండా చూసు కోవాలన్నారు ముఖ్యంగా కూలర్లు, పనికిరాని నీటి తొట్లు,ప్లాస్టిక్ డబ్బాలను, క్షుణ్ణంగా పరిశీలించి నీళ్ళు లేకుండా తొలగించాలన్నారు. అలాగే పనికిరాని పాత టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ బాటిల్స్, ఇంటి పరిసరాల్లో లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాలలో మురుగునీరు నిలువ లేకుండా ఇంటి యజమానులకు సూచించాలన్నారు. ఇలా క్రమం తప్పకుండా డ్రైడే కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు.డ్రైడే కార్యక్రమంలో పాల్గొని అధికారుల వివరాలను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు జరుగుతుందన్నారు. కావున అధికారులందరూ తప్పనిసరిగా డ్రైడే కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

## ఎస్సై ఆత్మహత్యాయత్నానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

అశ్వరావుపేట స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్సై ) శ్రీరాములు శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి గల కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలని చంద్రుగొండ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం చంద్రుగొండ అంబేద్కర్ విగ్రహం ఎదుట అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు తలారి నాగరాజు, ఎలమందల లక్ష్మణరావు, మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో ఆధిపత్యం, కుల వ్యవక్షత, తీవ్రంగా పెరుగుతుందన్నారు, ఇది అంతం అవలేదని గ్రామ స్థాయి నుంచి పట్టణాల వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా తీవ్రంగా ఉందన్నారు. ప్రభుత్వ అధికారులను కూడా కులం పేర వివక్షత చేస్తున్నారని దానిలో భాగంగానే ఈ ఘటన జరిగిందన్నారు.. ఎస్సై పై అధికారులకు చెప్పిన వారు పట్టించుకోలేదు కాబట్టే క్రింది స్థాయిలో ఉన్న సిఐ, కానిస్టేబుల్ ల వేధింపుల వల్ల ఆత్మహత్యాయత్నాని పూనుకోవడం జరిగిందన్నారు. ఇది పోలీస్ విభాగానికే మాయని మచ్చని ఈ ఘటనకు బాధ్యులైన వారిని చట్టపరంగా శిక్షించాలని, ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పోలీస్ కుటుంబాన్ని పరామర్శించాలని అదే విధంగా, పోలీసు ఉన్నత అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం, గ్రామ పెద్దలు లాజర్, ఇల్లంగి బాలకృష్ణ, గుర్రం సురేష్, తంబళ్ల. మంగయ్య నాగబాబు, వెంకటేశ్వర్లు, పానేమ్. నరేందర్, తలారి నరేందర్, తలారి అరవింద్, దాసరి వెంకటేష్, నందనూరు వినోద్, రాయి శ్రీను, బడుగు చరణ్, మిరియాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు ఘననివాళి

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

భారత ఉప ప్రదాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి వేడుకలలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామములోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూళ్ళ కుమారస్వామి, దేవస్థాన మాజీ చైర్మన్ ఏరుకొండ వేణుగోపాల్ రావు, పిట్టల రాజు, జోగుల కుమారస్వామి, అందే కృష్ణమూర్తి, తాండ్ర రాజేందర్, మంద శ్రీకాంత్, పొన్నాల పరుషరాములు, చిన్నపేల్లి శ్రీకాంత్, తాండ్ర బాబు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ డిక్లరేషన్లు అన్ని ఉత్తమాటలేనా...!

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్లు అన్ని ఉత్త మాటలేనా అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ ఎన్నికల ముందు హైదరాబాద్ యూత్ డిక్లరేషన్లో తెలంగాణ తొలి, మలి దశ ఉ ద్యమంలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, తల్లి, తండ్రి, భార్యకు 25000 గౌరవ పెన్షన్ ఇస్తానని ఇప్పటివరకు దాని ఊసే లేదని, ప్రతి ఏడాది జూన్ 2నాటికీ అన్ని శాఖల్లో జాబ్ క్యాలండర్ ప్రకటించి సెప్టెంబర్ 17 లోపు నియామకాలు చేపడతమని హామీ ఇచ్చి ఇప్పటివరకు జాబ్ క్యాలండర్ విడుదల చేయలేదని సెప్టెంబర్ లోపు నియామకాలు ఎలా చేపడతారని ప్రశ్నించారు. మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు అని చెప్పి మెగా డీఎస్సీ అని చెప్పి 7 నెలలు గడుస్తున్న నియామకాలు పూర్తి స్థాయిలో జరగడగం లేదని, మేఘ డీఎస్సీ విడుదల చేయాలి అని బీజేవై కార్యకర్తలు నిరసనలు చేస్తే పోలీసులతో నిర్బందించి, ముందస్తు అరెస్టులు చేసి, పలు చోట్ల లాఠీ ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. వెంటనే మెగా డి ఎస్ సీ ప్రకటించి నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. పోలీసులు తమ వైఖరి మార్చుకోపోతే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి అని జిల్లా పోలీస్ కమీషనర్ ను హెచ్చరించారు.
కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో కుల గణన, %కమిషన్ నివేదిక ఆధారంగా అధికారంలో వచ్చిన 6 నెలల్లోపే బీసీ రిజర్వేషన్లు పెంపోందిస్తామని అలాగే కొత్త స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్ 23% నుంచి 42% కి పెంచుతాం అన్న హామీని వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో 2వ దశ గొర్రెల పంపిణీ ఏమైంది అని ప్రశ్నించారు. జరిగిన మొదటివిడత కుంభకోణంలో గత ప్రభుత్వాన్ని కేసీఆర్ ని కాపాడే కుట్ర చేస్తుంది కాంగ్రెస్ రేవంత్ సర్కార్ అని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కోతలు అని రైతు సంక్షేమం కొరకు వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అని చెప్పి రైతులను మోసం చేసిందని, రైతన్నల సాగుకు ఇస్తానన్న 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేసారు. అర్హులైన మా మీడియా మిత్రులకు ఇళ్ళ కేటాయింపు హామీ హామీగానే ఉందని గత ప్రభుత్వం టిఆర్ఎస్ ఇల్లు నిర్మించి ఇస్తానని 10 ఏళ్ళు మోసం చేసి, కాంగ్రెస్ రేవంత్ సర్కార్ కూడా అదే తోవలో పోతుందని అన్నారు. ఉచిత బస్సు అని అమ్మాలక్కలకు కొట్లాట పెట్టిందని ఆటో డ్రైవర్ అన్నలకు భరోసాగా ఏడాదికి 12000 ఆర్థిక సాయం ఏమైందని రేవంత్ ని ప్రశ్నించారు. మేనిఫెస్టో లో పెట్టిన డిక్లరేషన్లు వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. నిన్న జరిగిన జిల్లా కలెక్టర్, మునిసిపల్ కమిషనర్ జిల్లా అధికారులతో సమావేశం జరిగిందని అర్బన్ నియోజకవర్గంలో అమ్మ వెంచర్, సోనీ ఫంక్షన్ హాల్ బ్రిడ్జి పనులు మద్యాంతరంగా నిలిచిపోయిన వాటిని పూర్తి చేయాలనీ, కంటేశ్వర్, గాజుల్ పేట్, దేవి టాకీస్ స్మశాన వాటికల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని అలాగే నగరంలో బొందెం చెరువు, రామర్తి చెరువు కబ్జా దారుల పైన చర్యలు తీసుకోవలని, శంబుని గుడి చుట్టూ ఉన్న అక్రమ షాపులను తొలగించాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో 12 ఎకరాలలో స్పోర్ట్స్ స్టేడియం నిర్మించాలని జిల్లాలో జాతీయ స్థాయి క్రీడాకారులు ఉన్నారని వారికీ ఉపయోగకరంగా ఉ ంటుందని భోధన్ బస్టాండ్ కాంప్లెక్స్ వంటి సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు, కార్పొరేటర్స్ ఎరం సుధీర్, మాస్టర్ శంకర్, అసంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, బీజేపీ ఆఫీస్ సెక్రటరీ బద్దం కిషన్, మండల అధ్యక్షులు గడ్డం రాజు, పుట్ట వీరేందర్, బీజేపీ నాయకులు, ప్రభాకర్, ఆనంద్, పవన్, కార్తీక్, ఖైజార్, అంబదాస్, హరీష్, భూమేష్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (07-07-24)FF_times of varha main (13-2).qxd 7/7/2024 5:36 AM Page 6





# నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండును ఆకస్మిక తనిఖీ

**బస్సు సౌకర్యం , జీరో టికెట్ పై ప్రయాణికులతో మాట ముచ్చట**

**ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి**

**నర్సాపూర్ బస్టాండ్‌లో నీరు నిలవకుండా చూడాలి**

**అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో నీ బస్టాండ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. బస్టాండ్ చుట్టూ కలియ తిరుగుతూ అన్ని రోడ్లను, భవనాలను ,రికార్డులను, అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ నర్సాపూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు అసౌకర్యాలు కల్పించవద్దని, వర్షాకాలంలో నీరు నిలవకుండా జాగ్రత్త పడాలని, బస్సుల వేళలో సమయపాలన పాటించాలని కోరారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ఉచిత బస్ మహిళలకు గ్రామీణ ప్రాంతం నుంచి మండల కేంద్రాలకు ఉన్నత చదువుల కోసం వచ్చే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఉచిత ప్రయాణంపై మహిళలను ప్రయా ణికులను తో ముచ్చటించారు. ప్రయా ణికులు జీరో చార్జి పై మహిళ సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. గ్రామ ,మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, ఏలాంటి పర్మిషన్లు లేకుండా భవనాల నిర్మిస్తే చట్టరిత్య కఠిన చర్యలు చేపడతామన్నారు. భవన నిర్మాణాలు చేపట్టేవారు ప్రభుత్వ అనుమతితో భవన నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డిఓ జగదీశ్వర్ రెడ్డి, తాహాసిల్దార్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాలానగర్ ప్రభుత్వ పాఠశాలలో బదిలిపై వెళుతున్న ఉపాధ్యాయులను సన్మానించిన కార్పొరేటర్ రవీందర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల లో ఐదుగురు ఉపాధ్యాయులు బదిలల పై వేరే చోటు కు వెళ్తున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వారిని శాలువాలతో సన్మానించడం జరిగిందింది . ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు మీ అనుభవాలు నేటి తరానికి బంగారు బాట లు వారిలో క్రమశిక్షణ పెంచుతూ విద్య బోధించినందుకు ఎంత మంది ప్రభుత్వ అధికారులు, వైద్యాధికారులుగా విధులు నిర్వహిస్తుంటారో ఇప్పుడు కూడా మీరు పదవీవిరమణ చేసిన తర్వాత మీయొక్క అనుభవాన్ని నేటి తరానికి అందజేయాలని నా కొరిక అని ఆయన అన్నారు పాఠశాల అభివృద్ధి కొరకు శ్రీకాంత్ రెడ్డి ఎంతో కృషి చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, విద్యార్థి విద్యార్థునులు, తదితరులు పాల్గొనడం జరిగింది...

## నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**పెండింగ్ ధరణి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి**

**అధికారులు సమయపాలన పాటించాలి :మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

అధికారుల సమయపాలన పాటించాలని , పెండింగ్లో ఉన్న ధరణి దరఖాస్తులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. పలు రికార్డును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్‌డిఓ తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి

**ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు దరఖాస్తులు స్వీకరణ**

**మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి కే .రమాదేవి**




టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

సోమవారం నుండి జిల్లాలోని ఆర్డీవో అన్ని తహసిల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు ఆయా మండలానికి సంబంధిం చిన సమస్యను సంబంధిత ఆర్డీవో కార్యాలయాలు మండల తాసిల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు రూపంలో అందజేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు శనివారం ఆర్డిఓ కార్యాలయం నుంచి ఆమె మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారంలో ధరణిలో ఏ మాడ్యూల్ పై ప్రజలు దం ఖాస్తు చేయాలనే అంశంపై తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ ల్లోను, మీ సేవా కేంద్రాల్లోను ప్రజలకు తెలిసే విధంగా స్పష్టంగా తెలుగులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నట్లు సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి తహసిల్దారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. మండల స్థాయిలో ప్రజలు సుదూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి ప్రజావాణిలో దరఖాస్తులు ఇవ్వడానికి వస్తున్నారని, పరిపాలన ప్రజలకు చేరువ చేయాలనే సంకల్పంతో అర్. డి. ఓ.తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. మండలస్థాయిలో ప్రజావాణి నిర్వహించడం వల్ల ప్రజలకు దూరా భారంతో పాటు వ్యయ ప్రయాసలు తగ్గనున్నాయని ఆమె పేర్కొన్నారు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు తాసిల్దాకార్యాలయాల్లోను, ఆర్డిఓ కార్యాలయాల్లో నందు ప్రజావాణి ఉంటుందన్నారు

## ఏడు బిల్లులకు గవర్నర్ ఆమోదం!

(మొదటి పేజీ తరువాయి)..

దాంతో ఆ ఆలోచనను విరమించుకొని రెండు పంచాయతీలుగా విభజించే ప్రయత్నం చేసింది. చివరకు భద్రాచలం, సీతారాంనగర్, శాంతినగర్ గ్రామ పంచాయతీలుగా విభజిస్తూ చేసిన సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపారు. టిమ్స్ పేరుతో రాజధాని నగరానికి నలువైపులా నిర్మిస్తున్న నాలుగు ఆస్పత్రులకు నిమ్స్, ఎయిమ్స్ మాదిరిగా స్వయం ప్రతిపత్తి హోదా దక్కనుంది. ఈ మేరకు తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస(టిమ్స్) బిల్లుకు గవర్నర్ ఆమోదం తెలిపారు. ఇది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉభయ సభలు ఆమోదించిన బిల్లులే. గచ్చిబౌలి, ఎల్బీనగర్, సనత్‌నగర్, అల్వాల్‌లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయి. ఈ బిల్లు ఆమోదంతో టిమ్స్‌లకు ప్రత్యేక పాలకమండలి ఉంటుంది. వైద్యులు, వైద్య సిబ్బంది, ఇతర పారా మెడికల్ స్టాఫ్‌ను స్వయంగా నియమించు కునే అధికారం ఈ సంస్థలకు ఉంటుంది. సొంతంగా ఆదాయాన్ని, నిధులను సమకూ ర్చుకొనే వెసులుబాటు కూడా ఉంటుంది. ఒక్కో టిమ్స్‌లో 150 గదులు ప్రైవేటు వ్యక్తులకు వైద్య సేవలకు ఉపయోగిస్తారు. టిమ్స్‌లకు చైర్మన్‌గా ముఖ్యమంత్రి ఉంటారు. నిమ్స్, ఎయిమ్స్ మాదిరిగా డైరెక్టర్స్‌ను నియమిస్తారు. పీజీ మెడికల్ సీట్లతో పాటు మెడికల్ రీసెర్చ్, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తారు. మైనార్టీ కమిషన్‌లో జైన్ సామాజిక వర్గానికికూడా ప్రాతినిధ్యం కల్పించారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లు, బస్ భవన్ భూములు ఉండే ఆజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా బిల్లును కూడా గవర్నర్ పరిశీలించినట్లు తెలిసింది. కానీ, దానికి ఆమోద ముద్ర పడిందా లేదా అన్నది తెలియరాలేదు.

## జూనోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రజలకు జంతువుల నుండి సంక్రమించే జూనోటిక్ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, పెంపుడు జంతువులకు యాంటి రాబిట్ వాక్సిన్ వేయలని, జులై ఆరో తేదీని జూలోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల నివారణ అవగాహన కార్యక్రమంను నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలోని పశు వైద్యశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ వెటర్నరీ దావకానాల్లో పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయాలన్నారు. జూనోటిక్ వ్యాధికి వ్యతిరేకంగా అవగాహన పెంచడానికి మనం ప్రతిసంవత్సరం ఈ రోజును గుర్తుచేసుకుంటున్నమని, మూగజీవాల పెంపకంలో అవగాహనతో పాటు అప్రమత్తత ఎంతో అవసరం. మనం ఎంతో అభిమానంగా పెంచుకునే కుక్కల నుంచి ర్యాబిస్, గజ్జి, పశువులు, గొర్రెలు, మేకలు వంటి గడ్డి తినే జంతువుల నుంచి ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు మనుషులకు సోకుతాయని ,ఈ సంక్రమిత వ్యాధులనే జూనోసిస్ వ్యాధులు అంటారు. ముఖ్యంగా వీధి కుక్కల నుంచి ర్యాబిస్ వేగంగా వ్యాపించి ప్రాణాంతకంగా మారుతుంది. పశువుల నుంచి మనుషులకు తరచుగా వచ్చే మరో వ్యాధి ఆంత్రాక్స్. దీన్ని దొమ్మ రోగం అని కూడా పిలుస్తారు. మనుషుల్లో చర్మంతో పాటు పేగులు, ఊపిరితిత్తులకు సోకే ఈ వ్యాధి అత్యంత ప్రమాదం. పశువులు, గొర్రెలు, మేకలు, గాడిదలు, గుర్రాల్లో ఆంత్రాక్స్ చాలా వేగంగా విస్తరిస్తుంది. ఈ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం కేంద్ర ప్రభుత్వం పిలుపునందుకొని ఏక్ పేడ్ మా కే నాం అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ సేవ పథకం (ఎన్.ఎస్.ఎస్)లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్న ప్రభ,అధ్యాపకులు,కళాశాల సిబ్బంది మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోత్స్న ప్రభ మాట్లాడుతూ ప్రాణికోటి జీవ సంరక్షణకై స్వచ్ఛమైన గాలి వాతావరణం కొరకు ప్రతి ఒక్కరూ తల్లి పేరు మీద మొక్క నాటి వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల నుండి విచ్చేసిన ప్రిన్సిపల్స్ డా.ప్రభు,డా.రాధిక, డా.సంఘీ రమేశ్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాసరెడ్డి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ జహేదా బేగం,కళాశాల అధ్యాపకులు డా.సురేష్, డా.రవీందర్,డా. శశిధర్,డా.వెంకటేశ్వరరావు, డా.శ్రీనివాసులు,డా.మల్లేశం, చెన్నోజి,రమాదేవి,డా.నాగేంద్ర, డా.మంజు కళాశాలసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విభజన సమస్యలే ఎజెండా

(మొదటి పేజీ తరువాయి)..

గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని చంద్రబాబును రేవంత్‌రెడ్డి అడిగారని తెలిసింది. ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు పంచాయతీలను విలీనం చేయాలని కోరినట్టు సమాచారం. ఇదే అంశంపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిసింది. హైదరాబాద్‌లో కొన్ని భవనాలు తమకు కేటాయించాలని ఏపీ కోరినట్టు తెలుస్తోంది. అయితే అందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరస్కరించారని సమాచారం ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు ముందుకెళ్లేందుకు అధికారులు, మంత్రులు, అనంతరం ముఖ్యమంత్రుల స్థాయిలో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. చర్చల్లో తెలంగాణ నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఏపీ నుంచి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, జనార్ద న్‌రెడ్డి, కందుల దుర్గేశ్‌తో పాటు ఇరు రాష్ట్రాల సీఎస్‌లు శాంతి కుమారి, నీరబ్ కుమార్‌తోపాటు పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీ ఏర్పాటు




చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి ప్రవర్తన వైపు అడుగులు వేయాలనే ఆలోచనతో ఏడుగురు సభ్యులతో కలిసి యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎండి వాజీద్ తెలిపారు. శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీస్ శాఖ ఆదేశాల మేరకు పాఠశాలలోని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిపి యాంటీ డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ... ఈ యాంటీ డ్రగ్స్ కమిటీ పాఠశాలలోని విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి సరైన సలహాలు, సూచనలు, ఇవ్వడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, డ్రగ్స్, మాదకద్రవ్యాల, వైపు వెళ్లకుండా ఈ కమిటీ ప్రయత్నిస్తుందన్నారు. ఈ కమిటీ స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తూ ఎప్పటికప్పుడు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను, ఆరోగ్య సమస్యలను, వివరిస్తూ విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తారన్నారు. అలాగే పాఠశాల పరిసరాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, విక్రయాలు చేపట్టిన, అవి విద్యార్థులకు అమ్మాలని చూసిన వారిని ఈ కమిటీ సభ్యుల ఫిర్యాదు మేరకు వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు ఎండి వాజిద్ (హెచ్ఎం), కమిటీ సభ్యులు గుర్రం సురేష్ బాబు, షేక్ జాఫర్, సిహెచ్ మధుసూదన్ రావు, కే సతీష్, గుర్రం మేఘన, పి సంతోష్, హెడ్ కానిస్టేబుల్ ఆదినారాయణ, కానిస్టేబుల్ శివ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు

**బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అధర్యపడవద్దని మాజీ మంత్రి,బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రైతులకు భరోసా కల్పించారు.బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే,మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన జిల్లాలో దాదాపు 52 వేల ధరణి అప్లికేషన్లు వచ్చాయని,అందులో ఇప్పటికే చాలా సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు.కలెక్టర్, జెసి, ఆర్డీవో గాని తొందరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగిందని,ఈరోజు ధరణి అప్లికేషన్లకు సంబంధించిన సమస్యలను గురించి మాట్లాడి పరిష్కరించడం జరిగిందనీ, కావున రైతులు ఆందోళన పడవద్దని, దరఖాస్తులు పరిష్కరించిన కొద్దీ ఇంకా వేలాది అప్లికేషన్లు వస్తూనే ఉన్నాయని సుదర్శన్ రెడ్డి తెలిపారు. ధరణి వల్ల రైతులు తమ భూమి అమ్ముకోవడానికి గాని ఇతర అవసరాలకు వినియోగించుకోవడానికి గాని వీలు లేకుండా జరిగిందని,ఇలాంటి తప్పులు జరగకుండా రైతులు ఇబ్బంది పడకుండా ఎక్కడికక్కడ తాసిల్దార్,ఆర్డీవోలు,కలెక్టర్లు సమస్యలు పరిష్కరించే ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని,నిజామాబాద్ జిల్లాలో అధికారులు అద్భుతంగా సమస్యలు పరిష్కరించారాని, కొంత మేరకు అప్లికేషన్లు పెండింగ్ లో ఉన్నాయని,అందులో నిజామాబాదులో కొత్తగా వచ్చిన 846 అప్లికేషన్లు పాతవి కలిపి ఆర్డీఓ దగ్గరికి పంపిన అప్లికేషన్లు 1092 జాయింట్ కలెక్టర్ దగ్గరికి పంపినవి 1100, మొత్తం 2162 అప్లికేషన్లు పరిష్కరించడానికి పంపడం జరిగిందని అన్నారు. బోధనలో తాసిల్దార్ దగ్గర 330 ఆర్ డి ఓ దగ్గర 390 జెసి దగ్గర 256 మొత్తం 976 పెండింగ్లో ఉన్నాయని, ఆర్మూర్లో తాసిల్దార్ దగ్గర 533 ఆర్డీవో దగ్గర 593 జెసి దగ్గర 345 ఉన్నాయని వీటిని అధికారులు తొందరగా పరిష్కరిస్తారని, రైతులు అధైర్య పడవద్దని సుదర్శన్ రెడ్డి హామీ ఇచ్చారు. రైతులకు పోస్టు ద్వారా పాసుబుక్కులు ఇంటికి వస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా నే సమస్యలు పరిష్కరించడంలో మొదటి స్థానంలో ఉంటుందని, సర్వేలన్నీ సక్రమంగా చూసి ఎవరి భూమిని వారికి పట్టా అచ్చే విధంగా ప్రభుత్వం చూస్తుందని రైతులకు ఇబ్బంది కాకుండా చూడడమే ప్రభుత్వం పని అని సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హంధాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, పిసిసి ప్రధాన కార్యదర్శి నాగేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఛేదనలో కుర్రాళ్లు చతికిల

(మొదటి పేజీ తరువాయి)..

నిరాశపరిచాడు. ఆల్‌రౌండ్ వాషింగ్టన్ సుందర్ (27), అవేశ్ ఖాన్ (16) ఆఖర్లో విలువైన పరుగులు జోడించినా.. ఫలితం దక్కలేదు. రవి బిష్ణోరు (9), ముకేశ్ కుమార్ (0) తేలిపోయారు. 19.5 ఓవర్లలో 102 పరుగులకే భారత్ ఆలౌటైంది. జింబాబ్వే బౌలర్లలో తెండారు చతార (3/16), సికందర్ రజా (3/25) మూడేసి వికెట్లతో మ్యాజిక్ చేశారు. జింబాబ్వేకు మెరుపు విజయం కట్టబెట్టారు.

## జర్నలిస్ట్ రాజు కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్





మెదక్ జిల్లా కౌడిపల్లి మండల కేంద్రంలో రామానందా చటర్జీ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రాజు ఏడుపాయల వనదుర్గా భవాని అమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు ఏడుపాయల అమ్మవారి ఆలయం సమీపంలో అమ్మవారి దర్శన నిమిత్తం స్నానం కోసం వెళ్లి నీటీలో మునిగి మరణించిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. శుక్రవారం ఆయన అంత్యక్రియలకు వివిధ జర్నలిస్ట్ సంఘాల నాయకులు, టి వై జె ఫ్ , రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు ఆదేశాల మేరకు టి వై జె ఫ్ ,యూనియన్ జర్నలిస్ట్ సభ్యులు జర్నలిస్ట్ రాజు పార్థిక దేహానికి గణ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా టి వై జె ఫ్,స్టేట్ జాయింట్ సెక్రటరీ రామానంద చటర్జీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ జర్నలిస్ట్ రాజు అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం,గత కొన్ని ఏళ్ల తరబడి జర్నలిస్టుగా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా అతను అందించిన సేవలను గుర్తించి రాజు పనిచేస్తున్న మీడియా రంగసంస్థ ద్వారా, ప్రభుత్వం ద్వారా అతని కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు, రాజు మరణంతో టి వై జె ప్ జర్నలిస్ట్ యూనియన్ వారి కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ టీ వై జె ప్ యూనియన్ సభ్యులు మెదక్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ చారి, రవి గౌడ్, భరత్ గౌడ్, నాగరాజు, శ్రీశైలం, మహబూబ్, గణేష్, సురేష్, మధు, బట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజేపి నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో బిజేపి నాయకులు మొక్కలు నాటారు. " అమ్మ పేరుతో ఒక మొక్క" నాటండి అని ప్రధాని పిలుపు నివ్వ డంతో శనివారం ఎడపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురు బిజెపి నాయకులు మొక్కలు నాటారు. భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి గ్రామ బూత్ అధ్యక్షులు సుధాకర్,అరుణ్,డ్యాకం సాయిలు,సోషల్ మీడియా ఎడపల్లి మండల కన్వీనర్ సాయి,చైతన్య, బట్టు రాజు,ప్రణయ్,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివికి, బిఆర్సీ పౌండేషన్ మరమ్మతులు

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కరిస్తుర్బా గాంధీ బాలికల విద్యాలనికి, బిఆర్(బెస్ట్ రన్నర్)యుఎస్ఎ బృందం మరమ్మ తులు చేయించారు. 3 లక్షల 5 వేల 310 రూపాయలతో విద్యాలయములోని 400 పగిలిన కిటిటీల అద్దాలను, మందమైన ఇనుపరేకులను, వాటికి సలాకలను, విద్యార్థుల సౌకర్యర్థం,బెస్ట్ రన్నర్ ఫౌండషన్ వారు చేయించారు. ఈ సందర్భముగా కెజిబివి, ఫౌండషన్ వారికి మెమెంటోను అందించి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ సందర్భముగా బెస్ట్ రన్నర్ పౌండేషన్ కొల్లేటి సతీష్, నర్సారెడ్డి మాట్లాడుతూ, విద్యారులంతా గురువులు చెప్పిన విధంగా పట్టుదలతో చదివి, యున్నత స్థాయిలో నిలబడాలని, దీనికి ఎల్లపుడు బెస్ట్ రన్నర్ (యుఎస్ ఎ)తోడ్పాటు యున్నటుందని తెలియజేశారు. ఉన్నత శిఖరాలకు చేరుకున్నాక, మీరుకూడా ఇతరులకు తమవంతు సహాయంగా సహాయపడాలని అన్నారు. కార్యక్రమములో వీరితోపాటు బెస్ట్ రన్నర్ సభ్యులు, విద్యాలయ ప్రత్యేక అధికారిని ప్రగతి, సవిత, శోభరాణి, బ్రీజరాణి ఉ పాధ్యాయబృందం, విద్యార్థులు యున్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే మందుల సామేల్

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



హైదరాబాద్ సెక్రటేరియట్‌లో శనివారం నాడు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కను కలిసి తుంగతుర్తి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీల రోడ్ల నిర్మాణం కొరకు 230 కోట్ల నిధుల మంజూరి కొరకు ప్రతిపాదనలు సమర్పించిన తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి లో ముందుకు సాగేలా నిధులు మంజూరు చేయాలని కోరిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు.

## మామిడాల గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మామిడాల గ్రామాన్ని శనివారం నాడు తిరుమలగిరి ఎంపీడీవో లాజర్ సందర్శించి గ్రామ సమస్యలను ప్రజల నుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో మురుగునీటి కాలువలను మరమ్మ చేయించడంతోపాటు కాలువల ద్వారా పంట పొలాలకు నీళు వెళ్లకుండా త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఏవైనా గ్రామ సమస్యలు ఉంటే ప్రజలు తమకు ఫిర్యాదు చేయాలని కోరారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శి మధు, ఫీల్డ్ అసిస్టెంట్ తోపాటు గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# నమస్తే తెలంగాణ పత్రికలను దగ్ధం చేసిన సిపిఐ నాయకులు

- అసత్యపు వార్త ప్రచురణకు నిరసనగా నమస్తే తెలంగాణ ప్రతులను దగ్ధం చేసిన సిపిఐ నాయకులు
- సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పాలనలో భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలకు న్యాయం జరుగుతుంది
- అసత్యపు వార్త కథనాన్ని ప్రచురించిన నమస్తే తెలంగాణ యాజమాన్యం బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- లేని పక్షంలో వేలాదిమంది గుడిసె వాసులతో నమస్తే తెలంగాణ ప్రధాన కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ నాయకుల హెచ్చరిక
- మీడియా బృందాన్ని తీసుకువెళ్లి గుడిసెలు వేసిన ప్రదేశంలో వాస్తవ పరిస్థితులను వివరించిన సిపిఐ నాయకులు



నమస్తే తెలంగాణ ప్రతులను దగ్ధం చేస్తున్న సిపిఐ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

నమస్తే తెలంగాణ దినపత్రికలో శుక్రవారం 1000 కి చదరపు గజం అనే శీర్షికన ప్రచురితమైన వార్తా కథనంపై సిపిఐ నాయకులు భగ్గుమన్నారు. శనివారం గుడిసెలు వేసుకున్న భూదాన్ భూమిలో పేద ప్రజలతో కలసి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు నమస్తే తెలంగాణ దినపత్రిక ప్రతులను దగ్ధం చేసి తమ నిరసన వ్యక్తం చేస్తూ నమస్తే తెలంగాణ దినపత్రిక యాజమాన్యానికి వ్యతిరేకంగా నినదించారు. మీడియా ప్రతినిధుల సమక్షంలో భూదాన్ భూమిలో సిపిఐ నాయకులు గుడిసె గుడిసె తిరుగుతూ మీ దగ్గర మేము ఏమైనా డబ్బులు వసూలు చేసామా?ఎవరికి భయపడకుండా వాస్తవాలు చెప్పాలంటూ సిపిఐ నాయకులు గుడిసె వాసులకు విజ్ఞప్తి చేయగా లేదు లేదు మీరు ఎవరు మా దగ్గర రూపాయి అడగలేదు, మీరు మా కోసం ఎంతో కష్టపడుతున్నారు అంటూ సమాధానం ఇచ్చారు. అనంతరం సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి,ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలను ఇక్కడి నుండి పంపించడానికి ఎన్ని కుట్రలు కుతంత్రాలకు పాల్పడిన బెదిరే ప్రసక్తే లేదని,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పాలనలో గుడిసెలు వేసుకున్న పేదలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని సిపిఐ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో కెసిఆర్ కుటుంబం నమస్తే తెలంగాణ పత్రిక స్థాపించి ఆంధ్ర సెంటిమెంటుతో కోట్లాది రూపాయలు దండుకున్న మాట వాస్తవం కాదా అంటూ వారు ప్రశ్నించారు. ఒక మంచి కుక్కను చంపాలంటే ముందుగా దానిని పిచ్చికుక్కగా ప్రచారం చేయాలని తరువాత కుక్కను చంపిన సమాజంలో వారికి చెడ్డ పేరు రాదు అనే నానుడిని నమస్తే తెలంగాణ పత్రిక యాజమాన్యం అనుసరిస్తూ గుడిసెలు వేసుకున్న పేదలను ఖాళీ చేయించాలంటే ముందుగా భూ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న సిపిఐ నాయకులపై బురద జల్లి, అక్కడ అసాంఘిక కార్యకలాపాలు, మత్తు పదార్థాల క్రయవిక్రయాలు జరుగుతున్నట్లుగా దుష్ప్రచారం చేసేందుకు నమస్తే తెలంగాణ యాజమాన్యం పథకం పన్నింది. అనుకున్నదే తడవుగా తమ పథకానికి వ్యూహం రచించి నమస్తే తెలంగాణ దినపత్రికలో ఈనెల 5 న శుక్రవారం 1000కి చదరపు గజం అంటూ అసత్యపు వార్త కథనాన్ని ప్రచురించి రెవిన్యూ,పోలీసు అధికారులను తప్పుదోవ పట్టించేలా కుట్రలకు పాల్పడింది,19 నెలలుగా గుడిసెలు వేసుకుని సొంతింటి కల నెరవేర్చుకునేందుకు పిల్లాపాపలతో భూదాన్ భూమిలో నివసిస్తున్న పేద ప్రజలను రోడ్డుపైకి తీసుకువచ్చి,భూదాన్ భూమిని భూస్వాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అప్పగించే కుట్రలో భాగంగా పేదలపై విషం కక్కుతూ వార్త కథనాన్ని ప్రచురించిందని మండిపడ్డారు. వేలాదిమంది సొంతిల్లు లేని నిరుపేదలకు గూడు కల్పించిన ఘన చరిత్ర కలిగిన సిపిఐ పార్టీ వారికి అండగా ఉంటూ జనసేవా దల్ పేరుతో టీం ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించిందన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలకు రోడ్ల సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు త్రాగునీటి కోసం మంచి నీటి ట్యాంకులు నిర్మించడం జరిగిందన్నారు. అలాంటి సిపిఐ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అసత్యపు ఆరోపణలు చేస్తూ నమస్తే తెలంగాణ పత్రికలో తప్పుడు వార్తలు ప్రచురించడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉ ంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన పత్రికలు బ్రతుకుతెరువు కోసం పల్లెల నుండి పట్నానికి వచ్చి ఇంటి అద్దె చెల్లించలేక సొంతింటి కల సాకారం చేసుకోవడానికి అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు రెవెన్యూ పరిధి రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 భూధాన్ భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలకు అండగా ఉ ండవలసిన నమస్తే తెలంగాణ దిన పత్రిక భూస్వాములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అండగా ఉంటూ, సుమారు 19 నెలలుగా గుడిసెలు వేసుకొని చంటి పిల్లలతో ఇక్కడే నివసిస్తున్న నిరుపేదలను ఖాళీ చేయించే కుట్రాలకు పాల్పడుతుందన్నారు. చిన్నపిల్లలు వృద్ధులతో నెలల తరబడి ఇక్కడే నివసిస్తున్నారని,తమ చిన్నారులను సైతం విద్య కోసం ఇక్కడినుండే బడికి పంపుతూ పెద్దవారు కూలి పనులకు వెళుతున్న దృశ్యాలు నమస్తే తెలంగాణ దినపత్రిక కంటికి కనిపించలేదా అంటూ ప్రశ్నించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ఎన్ని ఆటుపోట్లు ఎదురైన గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు దక్కేవరకు సిపిఐ పార్టీ భూ పోరాటం కొనసాగిస్తుందని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సామిడి శేఖర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హర్సింగ్ నాయక్, దాసరి ప్రసాద్, వేషాల నరసింహ, పొన్నాల యాదగిరి, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, కాటి అరుణ, నిరంజన్, పుల్లయ్య, సక్రు నాయక్, దేవమ్మ, మధు, వినోద్, యాదగిరి, నారాయణ, శ్రీదేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



భూ పోరాట కేంద్రం నుండి బడికి వెళ్తున్న చిన్నారులు

# ముల్లంగి గ్రామ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం..





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల ముల్లంగి గ్రామ శివారులో శనివారం ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. బొంకన్ పల్లి వైపునుండి గుర్తుతెలియని వ్యక్తి, టిజి.16ఎ1264 కారులో నిజామాబాద్ వైపు అతి వేగంగా వెలుచు,ముల్లంగి గ్రామానికి చెందిన కుమ్మరి కళావతి అనే మహిళను కారు డికొట్టింది. రోజు వారి లాగానే కళావతి, కూలిగా,పొలం నాట్లు వేయటానికి రోడ్డు ప్రక్కనుండి శాంతినగర్ వైపు వెలుతుండగా వెనుక వైపునుంచి, కళావతిని కారుతో డికొట్టడాని స్థానికులు తెలిపారు. దీనితో ఆమెకు చాతిలో, తలకు, తీవ్ర గాయాలయ్యాయని,కారు కళావతిని డీకొని దగ్గర్లోనే ఉన్నా చెట్టును బలంగా డికొని పొలాల్లోకి వెళ్లిందని, స్థానికులు తెలియజేశారు. గుర్తు తెలియని వ్యక్తి (కారు డ్రైవర్) మద్యం సేవించి ఉ న్నాడని, అతనికి కూడా తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుకొన్న మాక్లూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో నిజామాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారని ప్రత్యేక్ష సాక్షులు తెలిపారు.

## బిసి గురుకులాలలో సీట్లు పెంచాలి

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి

బిసి గురుకులాలలో సీట్లు పెంచాలని కోరుతూ మహాత్మా జ్యోతిభా పూలే గురుకులాల ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉ పాధ్యక్షులు తన్నీరు రాంప్రభు తెలిపారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీ గురుకులాలలో చదువుకొనుటకు చాలామంది విద్యార్థులు దరఖాస్తు పెట్టుకోవడం జరిగిందని కానీ కొంతమంది విద్యార్థులకు మాత్రమే గురుకులాలలో సీట్లు లభించడం జరుగుతుందని కొంతమందికి సీట్లు రాకపోవడంతో విద్యార్థులు నిరాశ, నిస్పృహలకు గురి కావడం జరుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థికి చదువు అందే విధంగా గురుకుల సీట్లను పెంచాలని గురుకులాలలో విద్యార్థుల యొక్క సంఖ్యను బట్టి సిబ్బందిని నియమించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు పెంచి విద్యార్థులకు సరిపడా ఆహారాన్ని అందించాలనికోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వంగరి బ్రహ్మం, లింగయ్య, రింకు తదితరులు పాల్గొన్నారు.

